**అనుబంధం I**

*(a) సమాఖ్య వ్యవస్థలో ఉన్న ఇబ్బందులు - సమస్యలు మరియు ప్రత్యామ్నాయాలు (2022), ఎమ్. సురేష్ బాబు, ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి, న్యూఢిల్లీ.*

*క్రింది లింకు పైన ఈ వ్యాసాన్ని పొందండి:*

[https://eacpm.gov.in/wp-content/uploads/2022/11/Federal-System-M.-Suresh-Babu.pdf](https://eacpm.gov.in/wp-content/uploads/2022/11/Federal-System-M.-Suresh-Babu.pdf)

ఈ వ్యాసంలో ప్రొఫెసర్ సురేశ్ బాబు గారు వివిధ ప్రభుత్వాల మధ్య సామరస్యపూర్వక విధానాల సంప్రదింపులు ఉండటమే కాకుండా 'అనువైన సమాఖ్య' నిర్మాణం కోసం కేంద్రము మరియు రాష్ట్రాల మధ్య 'ఇచ్చి పుచ్చుకునే ' విధానం ఉండాలని అభిప్రాయపడ్డారు. వేగవంతమైన ఆర్థిక వృద్ధిని సాధించడానికి , సామరస్యపూర్వక సమాఖ్య సంబంధాలని నిలుపుకోవడం ముఖ్యం, ఇది "కేంద్రము మరియు రాష్ట్రాలు రెండిటి మధ్య, ఇరువురికీ ప్రయోజనకరమైన పరిస్థితులను ఏర్పరుస్తుంది." సంకీర్ణ రాజకీయాల వలన జాతీయ విధాన నిర్ణయాలలో ప్రాంతీయ పార్టీలు ముఖ్య పాత్ర పోషించే పరిస్థితిని తీసుకువచ్చాయి; ఫలితంగా నేడు రాష్ట్రాలు ఒత్తిడిని కలిగించే సమూహాలుగానే కాకుండా, ఆర్థిక, వాణిజ్య మరియు వ్యాపార విధానాలను ప్రభావితం చేసే సంస్థలుగా మారాయి.

2. 1991 సంస్కరణల తరువాత , ఆర్థిక విధానాలలో వచ్చిన మార్పులు రాష్ట్రాలకు మరింత ప్రాముఖ్యత పెరిగేలా చేసాయి మరియు "కేంద్ర ప్రభుత్వ ఏకీకృత ధోరణులకు" వ్యతిరేకంగా రాష్ట్రాలు వాదించేలా చేశాయి. రాబడిని పెంచుకునే అధికారాల విషయంలో రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి లేకపోయినప్పటికీ ,రాబడి బదిలీల కోసం కేంద్రంపై రాష్ట్రాలు ఆధారపడినప్పటికీ. "కేంద్రము మరియు రాష్ట్రాల మధ్య ఇచ్చి, పుచ్చుకునే విధానాలకు మరియు చర్చలకు తావు లేకుండా చేసి, రాష్ట్రాలు కఠినమైన వైఖరిని అవలంబించేలా చేసింది". ప్రొఫెసర్ సురేశ్ బాబు గారు, కేంద్రం మరియు రాష్ట్రాల యొక్క వేర్వేరు విధాన వైఖరులను కలిగి ఉన్న మూడు విస్తృత రంగాలను గుర్తించారు. అవి, పరిపాలన కోసం సంస్థాగత ఒప్పందాలకు సంబంధించిన విధానాలు, నియంత్రణ

విధానాలలో సమస్యలు మరియు కేంద్రం ప్రకటించిన కొన్ని పథకాలు/కార్యక్రమాలను నిరోధించడానికి రాష్ట్రాల ముందస్తు విధానాలు మొదలైనవి.

3. ఉదాహరణకు, బాబు గారు నియంత్రణ వ్యవస్థలకు సంబంధించిన వైవిధ్యాలను గుర్తించారు. అవి (i) ఆర్థిక నిబంధనలు: ఒక వైపు కేంద్రము మరియు RBI, మరొక వైపు రాష్ట్రాల మధ్య సహకార బ్యాంకు నిబంధనలు, CBI మరియు ED వంటి కేంద్ర ఏజెన్సీల అధికారాలు; (ii) పర్యావరణ నిబంధనలు; జాతీయ గ్రీన్ ట్రిబ్యూనల్ (NGT) మరియు తీరప్రాంత నియంత్రణ జోన్ (CRZ); మరియు (iii) IAS మరియు IPS ఆఫీసర్ల బదిలీ. పథకాలు మరియు ప్రాజెక్టులను అమలు చేయడంలో, MNREGAకు సంబంధించిన విధి విధానాలు మరియు ఓడరేవుల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అనుమతులలో వైరుధ్యాలు ఉన్నాయి. దేశ-వ్యాప్త విధానాలకు సంబంధించి రాష్ట్రాలు ముందస్తు విధానాన్ని అవలంబించిన సందర్భాలు అనేకం. ఇవి (i) నూతన పెన్షన్ పథకం (NPS) పైన వెనకడుగు వేయటం, (ii) నూతన విద్యా విధానం మరియు NEET, (iii) GST కౌన్సిల్ నిర్ణయాలను సవాలు చేయడం, మరియు (iv) రాష్ట్ర ఆర్థిక సంఘం నియామకాన్ని ఆలస్యం చేయటం మొదలైనవి.

4. రాష్ట్రాల మధ్య విబేధాలకు మరొక ముఖ్యమైన కారణం ఆర్థిక నిర్వహణకు సమగ్ర విధానం లేకపోవడం. ప్రొఫెసర్ సురేష్ బాబు వాదిస్తూ, "రాష్ట్రాలు తీసుకునే చర్యల వలన కలిగే ప్రభావాలతో కేంద్ర ఆర్థిక నిర్వహణకు ఆటంకం కలుగుతుంది. ఇది కేంద్రం ఏర్పరచిన ఆర్థిక లక్ష్యాల నుంచి దారి మళ్లేలా చేస్తుంది. రాష్ట్రాల ఆర్థిక లోటుతో కేంద్రంపై ప్రభావం పడుతుంది". పెరిగిన ద్రవ్య లోటుకు ప్రధాన కారణం, పెరిగిన రెవెన్యూ లోటు. రాష్ట్రాల స్వంత పన్నులలో వచ్చిన ఆదాయ స్తబ్దత వలన ఆదాయాలు తగ్గి అది రెవెన్యూ లోటు పెరగడానికి దారి తీసింది.

5. కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య జరిగే గొడవల ఫలితంగా ఆర్థిక వ్యవస్థ అనేక మార్గాలలో ప్రభావితం అవుతోంది. మొదటిది, రెండు పక్షాల మధ్య సహకారం లోపించడం ద్వారా అత్యంత సమర్థంగా పని చేయగలిగే అవకాశం ఉండే చోట స్తబ్దత తలెత్తుతుంది. కానీ అలా చేయడం వలన ఎదుటి పక్షానికి బేరసారాలు చేసే అధికారాన్ని ఇచ్చి తమ స్వంత లాభాలను తగ్గిస్తాయనే ఆందోళన కారణంగా వారు ఎదుటివారికి సహకరించరు. రాష్ట్ర ప్రభుత్వాలు తాము చేసే వ్యయంతో పోటీ పడుతూ, తమ వ్యయ నిర్మాణాలను ఎక్కువగా స్వల్ప-కాలిక సంక్షేమ పథకాలకు మళ్లించటం వలన

ప్రభుత్వాల పెట్టుబడులలో తరుగుదల రావటం వలన అవి తక్కువ స్థాయిలలో ప్రజా వస్తువులను అందించడానికి దారి తీస్తుంది, దీన్ని ఆర్థిక పరిభాషలో స్తబ్ధతగా (హోల్డ్-అప్) గా చూస్తారు. రెండవది, సంక్షేమ పథకాలు మరియు సంస్థలను సృష్టించడంలో కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య పోటీ వలన , లావాదేవీ ఖర్చులు పెరగటం, సమాచార సౌలభ్యత లేకపోవడం వలన యంత్రాంగాల మధ్య సమర్థవంతంగా సహకారం లేకపోవడానికి దారి తీస్తుంది, ఇది మెరుగైన విధాన ఫలితాలకు బదులుగా దారుణమైన పరిస్థితులకు దారి తీస్తుంది. మూడవది, దీని వలన దీర్ఘకాలిక ప్రభావంతో సమాఖ్య వ్యవస్థలో సహకారం లేకపోవటం వలన ఏర్పడే ఘర్షణను 'రేస్ టు ది బాటమ్' లేదా అభివృద్ధి తగ్గించటానికి పోటీగా అభివర్ణిస్తారు. సంప్రదాయకంగా 'రేస్ టు ద బాటమ్' అంటే, పెట్టుబడులని ఆకర్షించడానికి పన్ను రాయితీలను అందించడం. అయితే, ఇటీవల రాయితీ సంక్షేమ సదుపాయాల ద్వారా ఒక కొత్త పద్ధతి రాష్ట్రాల మధ్య ఉత్పన్నమైంది. నాలుగవది, రాష్ట్రాల పనితీరుపై గమనించలేని మరొక దీర్ఘ-కాల ప్రభావం, తక్కువ పెట్టుబడులు రావటం వలన అధిక లావాదేవీలు పెరగటం మరియు మౌలిక సదుపాయాల నాణ్యతలో లోపాలు ఉండటం వలన సంక్షేమ విషయాలలో రాష్ట్రాల మధ్య పోటీ వలన ఈ సమస్యలు ఉత్పన్నం అయ్యాయి.

6. ప్రొఫెసర్ సురేష్ బాబు రెండు-దశల ఆర్థిక సర్దుబాటు ప్రక్రియను అందించారు మరియు ఈ మూడు రంగాలలో రాష్ట్రాలను సంస్కరించడానికి కొన్ని ప్రతిపాదనలను సూచించారు. స్వల్ప-కాలికంగా సాధించవలసిన ఆర్థిక సర్దుబాటు కోసం, (i) బడ్జెటేతర నిధులను రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలను సమీకృతం చేయడం; మరియు (ii) మెరుగైన లక్ష్యాల ద్వారా రాష్ట్రాలలో ఉన్న రాయితీలను సంస్కరించటం,'సంక్షేమ ప్రయోజనాల కొరకు రాయితీలను ఉచితాలుగా మార్చడాన్ని నిరోధించడం; యోగ్యత గల వస్తువుల నుంచి యోగ్యత లేని వస్తువులకు రాయితీలు మారడాన్ని నిరోధించడం; యోగ్యత గల వస్తువుల యొక్క స్పష్టమైన జాబితా రూపకల్పన చేసి వాటిని ప్రత్యక్ష నగదు బదిలీ వ్యవస్థకు తరలించటం (DBT). నిర్ణీత కాలం (మీడియం-టర్మ్) కోసం ప్రతిపాదించిన మూడు సంస్కరణలు : (i) రెవెన్యూ, వ్యయం, ఋణ నిర్వహణ మరియు పన్నేతర రెవెన్యూల సంస్కరణ; (ii) పెట్టుబడిదారులకు మార్గదర్శకాలు అందించే ఋణ స్థిరత్వ సూచికల ( debt sustainability index) అందించటం, వీటి ద్వారా వీరు ప్రభుత్వ నిధుల

సంస్కరణలను ప్రోత్సహిస్తారు తద్వారా మరింత పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని తేవడం; మరియు (iii) రాష్ట్రాలు నిర్వహించే పబ్లిక్ సంస్థలను పునర్నిర్మించడం వంటి వాటిని ఆయన సూచించారు.

మూడు ముఖ్యమైన ప్రాధాన్యతలను కూడా బాబు గారు సూచించారు. ఇవి: (i) వివిధ మార్గాల ద్వారా రాష్ట్ర స్థాయి పెట్టుబడులను పెంచడం; (ii) స్థానిక ప్రభుత్వాల నిధులను పెంచడం, మరియు (iii) రాష్ట్రాల పన్నేతర రెవెన్యూలను పెంచడం.

సామరస్యపూర్వక సమాఖ్య వ్యవస్థను నిర్మించాలంటే రాష్ట్రాలతో నిరంతరంగా సంబంధాన్ని కొనసాగించాలని మరియు వాటి మధ్య పరస్పర విశ్వాస వాతావరణాన్ని పెంపొందించాలని బాబు గారు కోరారు.

*(b) పైన తెలుపబడిన అధ్యయనం గురించి ఎమ్. గోవింద రావు, 14వ ఆర్థిక సంఘం మాజీ సభ్యులు మరియు NIPFP మాజీ డైరెక్టర్ వ్యాఖ్యలు.*

7. ప్రొఫెసర్ రావు అభిప్రాయం ప్రకారం ప్రభుత్వాల మధ్య సామరస్యపూర్వక సంప్రదింపుల వలన మరియు అన్ని పక్షాలు స్వచ్ఛంద చర్యల ద్వారా సహకారానికి ప్రోత్సాహం కలుగుతుంది మరియు 'ఇచ్చి పుచ్చుకునే ' తగిన అవకాశాలతో బాగా పనిచేసే అనుకూలమైన సమాఖ్య నిర్మాణాన్ని సాధిస్తుంది. ఇంకా గోవింద రావు గారి అభిప్రాయం ప్రకారం, "కొంతమందికి లాభం కలిగి ఇతరులకు నష్టం కలిగితే లేదా, కొందరు వ్యక్తులకు, ఇతరుల కంటే ఎక్కువ లాభం కలిగితే, లాభం పొందినవారు సహకారం అందించి నష్టం పొందిన వారికి పరిహారం అందించాలి. మరో విధంగా చెప్పాలంటే, రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో 'సహకారాన్ని' నిర్ధారించడంలో సవాళ్ళు ఉంటాయి. సహకారం సాధ్యమయ్యే రంగాలలో కూడా, ప్రభుత్వాల మధ్య సహకారం, చర్చలు మరియు వివాద సంబంధమైన పరిష్కారాలను ప్రోత్సహించడానికి, సంస్థాగత యంత్రాంగం అవసరం." దురదృష్టవశాత్తూ, వారి దృష్టిలో, ప్రభుత్వాల మధ్య సమన్వయం మరియు చర్చలు నిర్వహించడానికి సమర్థమైన వేదిక భారతదేశంలో లేదు. ఈ ప్రయోజనం కోసం ఒక వేదికను అందించడానికి రూపొందించబడిన అంతర-రాష్ట్ర కౌన్సిల్‌ను కూడా కేంద్ర హోమ్ శాఖ పరిధిలో ఉంచారు. ఫలితంగా, సహకారానికి బదులు అన్ని విధాలుగా పోటీ ఉంటుంది. దోపిడీతత్వ పోటీని నివారించడానికి, పోటీ సమానత్వం మరియు సముచితమైన వ్యయ ప్రయోజనాల యొక్క కొలమానాన్ని

నిర్ధారించడం అవసరం. దీని కోసం లావాదేవీ ఖర్చులను తగ్గించడానికి మరియు సమర్థవంతమైన పోటీని ప్రోత్సహించడానికి సంస్థాగత యంత్రాంగాన్ని కలిగి ఉండటం ముఖ్యం.

8. అంతేకాకుండా, విభిన్న ప్రాధాన్యతలను అనుసరించి ప్రజా సేవలను అందించడం సమాఖ్యవాదం యొక్క ప్రధాన సూత్రం మరియు ప్రజా శ్రేయస్సు విధానాలు మరియు నియమాలలో ఏకరూపతను బలవంతంగా తీసుకురావడం సమాఖ్యవాదానికి వ్యతిరేకం అని ప్రొఫెసర్ రావు సూచించారు. అందరికి సమానమైన మౌలిక సదుపాయాలు మరియు ప్రజా సేవలను నిర్దిష్టమైన పన్ను విధానాలతో అందించడానికి, ఈ విధానాలు అసమానతలను తొలగించినా తొలగించకపోయినా, సంస్థల యొక్క పని తీరు ప్రోత్సాహకాలను ప్రభావితం చేస్తుంది. వ్యాసం లో ఉదహరించిన అనేక అసమానతలలో, భాద్యత నిర్వహణలో ఉన్న అస్పష్టత (ఓవర్ ల్యాపింగ్ అసైన్మెంట్) వ్యవస్థను తగ్గించటానికి సంస్కరణలను చేపట్టటం ఒక సమస్య. నియంత్రణ చేయలేని పరిస్థితలను తగ్గించటానికి కేటాయింపులని చేపట్టటంతో పాటు అభివృద్ధి మరియు సాంకేతికత మార్పుల వలన, కేటాయింపుల వ్యవస్థను పునః సమీక్షించాలి. ఇవి గవర్నర్, RBI, CBI లేదా ED, ఆహార పంపిణీ, పంట వ్యర్థాల దహనం, రాయితీలు లేదా "ఉచితాల" వ్యవస్థకు సంబంధించి ఉన్నప్పటికీ, ప్రొఫెసర్ సురేష్ బాబు తన వ్యాసంలో పేర్కొన్న అనేక సమస్యలను, కేటాయింపులు లేదా సంస్థాగత యంత్రాగాలను సవరించడం లేదా కోర్టులకు తెలియజేయడం ద్వారా పరిష్కరించవచ్చు.

9. కేంద్ర ప్రాయోజిత పథకాలు (CSS) 'నిర్దిష్ట ప్రయోజన బదిలీల' స్వభావం కలిగి ఉన్నప్పటికీ, అది రాష్ట్ర, లేదా జిల్లా లేదా మునిసిపాలిటీ లేదా పంచాయతీ ఏదైనా, ఈ పథకాలను, కనీస ప్రమాణాలు ఉండేలా, దిగువ స్థాయి సంస్థలలో అనుకూలత మరియు విశ్వాసాలను పరిచయం చేసేలా రూపొందించాలి. రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగబద్ధమైన బాధ్యత అయిన రాష్ట్ర ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేయడం మరియు వారి నివేదిక ప్రకారం చర్య తీసుకోవడం అనే ఉదాహరణలను పేర్కొంటూ, తన గురుతుల్యుడైన రాజా చెల్లయ్య చేసిన వ్యాఖ్యను ప్రొఫెసర్ రావు "వికేంద్రీకరణను అందరూ కోరుకుంటారు, కానీ వారి స్థాయి వరకు మాత్రమే" అని ఉదహరించారు.

(c) *కోవిడ్ మహమ్మారికి సమాఖ్య ప్రమాణాలతో కూడిన భారతదేశ స్పందన - "క్రమశిక్షణ లేని రాష్ట్రం" అనే ఆలోచనను సవాలు చేయడం, నిర్వికార్ సింగ్, భారత పబ్లిక్ పాలసీ సమీక్ష 2023, 4(1): 27-48*

https://doi.org/10.55763/ippr.2023.04.01.002

10. వివిధ స్థాయిలలో భారత ప్రభుత్వ స్పందనల సమాఖ్య ప్రమాణాలను కొత్తగా నిర్ధారించడం ఈ వ్యాసం యొక్క ప్రధాన ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వం ప్రభావవంతంగా పని చేసిన రంగాలను ఈ వ్యాసం ముఖ్యంగా పేర్కొంది. మార్చి 2020 లో జాతీయ లాక్‌డౌన్ మరియు ఏప్రిల్-జూన్ 2021లో రెండవ దశ మహమ్మారిని (కోవిడ్‌ను) ఎదుర్కోవడంలో చాలామటుకు సఫలం ఐనప్పటికి కొన్ని వైఫల్యాలు కూడా ఉన్నాయి. అన్ని స్థాయిలలో ప్రభుత్వాల మధ్య ప్రభావవంతమైన మరియు విస్తృతమైన సమన్వయం గురించి కూడా ఈ వ్యాసం ఉద్ఘాటిస్తుంది. దీనికి భిన్నంగా, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు ఆశించిన దాని కంటే మెరుగ్గా పని చేశాయి. ఇటీవలి దశాబ్దాలలో భారతదేశ పరిపాలన "గందరగోళంగా ఉన్న రాష్ట్రాన్ని" ప్రతిబింబిస్తుంది మరియు మహమ్మారి వలన తలెత్తిన సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో సమాఖ్య వ్యవస్థకు అనుకూలత ఉన్నప్పటికీ, స్థానిక స్థాయిలో సమర్థతను బలోపేతం చేయడం ద్వారా "సహకార సమాఖ్య" అనే భావనను మరింత ప్రభావవంతం చేయవచ్చు అనే ఆలోచనను ఇది సవాలు చేస్తుంది.

11. సమాఖ్య Vs ఏకీకృత వ్యవస్థ పాలనల యొక్క సంక్లిష్టతలను, మహమ్మారి వంటి పరిస్థితులలో ప్రభుత్వాల మధ్య సహకారం యొక్క ప్రాముఖ్యత మరియు వారి 24 సందర్భాల పరిశీలన (కేస్ స్టడీ) లో సమర్ధతవంతమైన సహకారం మరియు అధ్యయనాలలో ఉన్న తేడాలను ఈ అధ్యయనాలు ఉద్ఘాటించాయి. వారు ఈ కేసులను మూడు విభాగాలుగా వర్గీకరించారు అవి -- జాతీయ ఆధిపత్యం, అన్ని స్థాయిలలో బలమైన సహకారం. దేశా వ్యాప్తంగా వచ్చిన స్పందనలలో, మొదటగా కేంద్రీకృత ప్రేరణలు కలగటం, రాజకీయ నాయకుల మధ్య విస్తృతమైన సంప్రదింపులు, స్థానిక ప్రభుత్వాల కీలక పాత్రను పోషించటం, రాష్ట్రాల ఆర్థిక సామర్థ్యం క్షీణించడం మరియు ప్రస్తుత పరిపాలన విధానంలో కొంత వరకు అనుకూల వాతావరణం ఏర్పడటం.

12. రాష్ట్ర స్థాయిలో కోవిడ్-19 కేసుల నమోదు ప్రారంభమైనప్పుడు మొదట సామాజిక దూరం నియమాలు మరియు మార్గదర్శకాలు పరిచయం చేయబడ్డాయి కానీ వీటి అమలు మందకొడిగా జరిగాయి. కేసులు పెరిగినప్పుడు, విపత్తు నిర్వహణ చట్టం, 2005 యొక్క శాసనాన్ని ఉపయోగించి మార్చి 24, 2020న కేంద్రం అకస్మాత్తుగా దేశం అంతటా నిర్బంధాన్ని (lockdown) విధించింది.ఈ అధ్యయనం సూచించినట్లు, ఈ అత్యవసర స్పందనల యంత్రాంగం "రాజ్యాంగపరమైన కేటాయింపులలో ఆరోగ్యం రాష్ట్ర అంశం, కాని కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని ధృవీకరించినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని అనుసరించాలి." అయితే, నిర్బంధాన్ని (lockdown) దశలవారీగా సడలించడం ప్రారంభించినప్పుడు, తమ నిర్బంధాన్ని తొలగించటానికి (unlocking) వేగం మరియు వివరాలను నియంత్రించేందుకు రాష్ట్రాలకు గణనీయమైన వెసులుబాటును ఇచ్చింది.

13. మహమ్మారి మొదటి దశలోలాగా కాకుండా, రెండవ దశ మరింత తీవ్రంగా ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో నిర్బంధాన్ని (lockdown ) విధించలేదు. ఈ నిర్ణయాన్ని రెండు కారణాలు ప్రభావితం చేసి ఉంటాయి అని ప్రొఫెసర్ సింగ్ అన్నారు. మొదటిది, మొదటి జాతీయ నిర్బంధం (lockdown ) వలన కలిగిన తీవ్రమైన ఆర్థిక పరిణామాలను పునరావృతం చేయాలని కేంద్రం భావించలేదు. రెండవది, మొదటి దశను ఎదుర్కోవడంలో అనేక రాష్ట్రాలు మరియు స్థానిక ప్రభుత్వాలు తమని తాము నిరూపించుకున్నాయి అనే వాస్తవాన్ని గుర్తించడం. మహమ్మారి విస్తృతంగా వ్యాప్తి చెందడం వలన స్థానిక లేదా ప్రాంతీయ పరిస్థితులకు తగినట్లుగా నిషేధాలు ఉండాలి. అంతేకాకుండా విధులను స్థానిక మరియు రాష్ట్ర అధికారులు అమలుచేసే విధానం అమలులో ఉండాలి.

14. ద్వితీయ పరిశోధన మరియు స్వంత విశ్లేషణపై ఆధారపడి, ప్రొఫెసర్ సింగ్ ఇలా ముగించారు, "సార్వత్రిక లేదా పెద్ద ఎత్తున ర్యాండమ్ పరీక్షలు మరియు వ్యాప్తిపైన సరైన అవగాహన లేని కారణంగా, కేసులపైన ఏకీకృత నివేదన మరియు చికిత్స లేకపోవడం, మాస్కులను ధరించడం మరియు సామాజిక దూరాలను పాటించడం, కదలికల పరిమితులను అమలు చేయడం ఇవన్నీ జరగని కారణంగా 2020 రెండవ భాగంలో కేంద్రీకరణ మరియు వికేంద్రీకరణల మధ్య సమతుల్యత విషయంలో సాధారణ అంచనాకి రావడం కష్టంగా మారింది." ప్రొఫెసర్ సింగ్ ఇంకా ఇలా అన్నారు --" ఉపజాతీయ స్థాయిలో, రాష్ట్ర మరియు స్థానిక అధికారులు అమలు చేయవలసిన

ముఖ్యమైన సాధనాలు మరియు విధానాన్ని రూపొందించే వివరాలను తరచుగా ఈ ఉపజాతీయ స్థాయిలకు అప్పగించవచ్చు.స్థానిక స్థాయిలో, కేరళ వంటి రాష్ట్రాలు ఎక్కువ వికేంద్రీకరణను కలిగి ఉన్నాయి, అందువలన నగరాలలో, పట్టణాలలో మరియు గ్రామీణ పరిధిలో ఎన్నికైన ప్రతినిధులు ఉంటారు, వీరికి తగిన నైపుణ్యం మరియు అధికారం ఉంటాయి, కానీ అటువంటి సందర్భాలలో, స్థానిక పరిపాలనా నిర్మాణం ఏదైనప్పటికీ, రాష్ట్ర మరియు స్థానిక అధికారులు మరియ రాజకీయ నాయకుల మధ్య ఉండవలసిన సహకారం ప్రధానమైనది. ఏదేమైనప్పటికీ, దీనికి విరుద్ధంగా జరిగింది. అనేక రాష్ట్ర, నగర మరియు గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు కూడా మహమ్మారిని ఎదుర్కొనేందుకు వీరోచిత ప్రయత్నాలు చేశాయి, కాంటాక్ట్ ట్రేసింగ్, స్థానిక నిర్బంధాలు (lockdown), పరీక్షలు వంటి వాటి పరంగా తాము తీసుకోవలసిన చర్యలు తీసుకున్నాయి, అంతిమంగా వివిధ స్థాయిల ప్రభుత్వాల మధ్య చర్యలు మరియు సమన్వయాలు ముఖ్యమైనవి. మహమ్మారి మొదటి దశలో కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రయోయజనకరంగా ఉండే విధానాలను రూపొందించడం, అధికారం మరియు పోల్చతగిన  ప్రయోజనం ఉన్నచోట చర్యలు తీసుకోవడం, అత్యవసర ఆరోగ్య సంరక్షణ స్పందనలతో సహా, వ్యక్తిగత సంరక్షణ సామగ్రి (PPE kits) మరియు వైద్య సరఫరాల ఉత్పత్తి మరియు టీకాల అభివృద్ధి మరియు ఉత్పత్తిని ప్రోత్సహించడం వంటి చర్యలను చేపట్టి తన బాధ్యతలను నిర్వర్తించింది అని అనేక భారతదేశ అధ్యయనాలు తెలిపాయి. అయితే, ప్రత్యేకించి రాష్ట్రాల ప్రమేయం ఉన్నప్పుడు, తర్వాత చేపట్టే కార్యక్రమాలలో ఇది విఫలమైంది."